క్లుప్తంగా

ఆడుదాం ఆంధ్రా పోటీలకు దరఖాస్తు చేసుకోవాలి

తాడికొండ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటల్లో పాల్గొనేందుకు 15 సంవత్సరాలు నిండిన యువకులు దరఖాస్తు చేసుకోవాలని తాడికొండ ఎంపీడీఓ అత్తోట దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15– 20 వరకు మండల స్థాయిలో పోటీలు జరుగుతాయని ఈ పోటీలలో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ జట్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విజేతలను నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పాల్గొనే విధంగా పోటీలలో జరిగే పోటీలకు ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుంది కనుక ఆడుదాం ఆంధ్రా పోటీలకు యువత దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కేఎల్‌యూకు జాతీయ అవార్డు




మంగళగిరి: అత్యున్నత డిజిటల్ అభ్యాసాలను స్వీకరించడంతో పాటు విద్యార్థులకు వీడియోల రూపంలో పాఠ్యాంశాలు అర్థమయ్యేలా చేయడంలో కేఎల్ యూనివర్సిటీకి జాతీయ స్థాయి అవార్డు అందుకున్నట్లు ప్రొ వైస్ చాన్సలర్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ వి.రాజేష్ తెలిపారు. సోమవారం యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన ఢిల్లీలోని ఐఐటీ ప్రాంగణంలో నిర్వహించిన సదస్సులో దేశంలో వీ బాక్స్ అనే సాఫ్ట్ వేర్ సంస్థ డీమ్డ్, ప్రైవేటు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో బోధనా ప్రమాణాలను బట్టి ఆయా విశ్వవిద్యాలయాలను అవార్డులకు ఎంపిక చేయగా కేఎల్ యూనివర్సిటీ అవార్డుకు ఎంపికై౦దన్నారు. సదస్సులో పాల్గొన్న యూనివర్సిటీ అసోసియేట్ డీన్ కె.జ్యోతిర్మయి బ్రహ్మానందం, సెంటర్ ఎమ్మెర్జింగ్ ఫోరం చైర్మన్ అనిల్ సహస్ర బుద్ధే, మాజీ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి కాన్పూర్ ఐఐటీ ప్రొఫెసర్ ఆసర్ ఖన్, వీ బాక్స్ సాఫ్ట్ వేర్ సంస్థ సీఈఓ నిర్మల్ సింగ్ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న జ్యోతిర్మయి బ్రహ్మానందం వీసీ జి.పార్థసారథి వర్మ తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం



ఫిరంగిపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా, గురువారంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ షేక్ షహిలాబేగమ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటైన పంచాయతీ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి హాజరు అవుతున్న దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎంపీడీఓ పీజే విలియమ్స్ మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి గ్రామంలో దీనిపై టాం-టాం ద్వారా ప్రజలకు తెలియజేసి ప్రచారం నిర్వహించాలన్నారు. సమావేశానికి వచ్చే అధికారులు పూర్తి స్థాయి సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల ప్రతిభ



మేడికొండూరు: మండల పరిధిలోని డోకిపర్రు సమీపంలోని యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూ సోమవారం నిర్వహించారు. యూటీఎస్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ ఆధ్వర్యంలో కళాశాల డిప్లొమా విద్యార్థులకు నిర్వహించారు. మొదటి రౌండ్ రాత పరీక్ష, ఉత్తీర్ణులైన వారికి రెండో రౌండ్ టెక్నికల్ అండ్ హెచ్ఆర్ నిర్వహించారు. ఎంపికైన ఐదుగురు విద్యార్థులు ఆర్.సుదర్శనరావ్, ఎం.అలేఖ్య, ఎం.గాయత్రీదేవి, బీ.నాగాయత్రి, టి.వెంకటప్రసాదరెడ్డి 6ఎల్‌పీఏ ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవ.ఫాదర్ పాలిమా మర్రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఏఎన్‌యూలో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జువాలజీ అండ్ ఆక్వా కల్చర్ విభాగంలో సోమవారం సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో నంబూరు వివా స్కూలు విద్యార్థులు తిలకించారు. జువాలజీ ఉపయోగాలు, ప్రాముఖ్యత గురించి అధ్యాపకులు వివరించారు. విద్యార్థులకు సైన్స్ కోర్సులపై అవగాహన కల్పించడానికి వర్సిటీ కూడా ప్రదర్శనశాలను ఏర్పాటు చేయనున్నట్లు జువాలజీ అండ్ ఆక్వా కల్చర్ విభాగాధిపతి, ఓఎస్‌డీ ఆచార్య కె. సునీత తెలిపారు. విద్యార్థులకు సైన్స్ కోర్సుల ప్రాముఖ్యతను జువాలజీ విద్యార్థులు వి. షణ్ముఖ కళ్యాణ్, శివ కోటయ్య, రాజకుమార్ తదితరులు వివరించారు. కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు ఆచార్య జి.సింహాచలం, ఆచార్య వీరయ్య పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం

- యువత విద్యార్థులు నమోదు చేసుకోవాలి
- ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్సీ హనుమంతరావు



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పాల్గొన్న కమిషనర్ నిర్మల్ కుమార్ తదితరులు



నగర పురవీధులలో సాగుతున్న ఆడుదాం ఆంధ్రా ర్యాలీ

మంగళగిరి: రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సుతో యువతను విద్యార్థులను క్రీడలలో పాల్గొనేలా ఉత్సాహపరిచేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తెలిపారు. ఆరోగ్య ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో యువత, విద్యార్థులు భారీగా పాల్గొని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

మంగళగిరి– తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందించడంతో పాటు ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఉత్సాహవంతులైన యువకులు, విద్యార్థులు ఆరోగ్య ఆంధ్రలోప పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నగర కమిషనర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ యువతకు ఆరోగ్యం శ్రేయస్సు యొక్క మార్గదర్శిని ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక శ్రమను ప్రోత్సహించడం, జట్టు కృషిని పెంపొందించడం, సానుకూల విలువలతో కూడిన జీవనం సాగించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని స్వీకరించడానికి యువతను ప్రోత్సహించడమే కార్యక్రమ ఉద్దేశమని చెప్పారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో క్రీడలతో ఆరోగ్యవంతమైన జీవన శక్తి ప్రదర్శిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వివరించారు. అనంతరం పురవీధుల మీదుగా నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆలోచింపజేసింది. ఆరోగ్యా ఆంధ్రా ర్యాలీలో భారీగా యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. డిసెంబర్ 15 వ తేదీ నుంచి ఫిబ్రవరి 3 వ తేదీ వరకు యాభైరోజుల పాటు నిర్వహించనున్న క్రీడలలో పాల్గొనే ఆసక్తి కలిగిన యువకులు, విద్యార్థులు సోమవారం నుంచి డిసెంబర్ 13 వ తేదీ వరకు సమీప గ్రామ, వార్డు సచివాలయాల్లో, ఆన్‌లైన్ పోర్టల్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1902కి కాల్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నగర అడిషనల్ కమిషనర్ కె.హేమమాలిని, డెప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు, సెక్రటరీ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కథను నమ్ముకుని సినిమాలు నిర్మిస్తే విజయవంతం

తెనాలి అర్బన్: కథను నమ్ముకుని సినిమాలు తీస్తే విజయం సాధ్యమని మా ఏపీ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా పేర్కొన్నారు. మా ఏపీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 15 సినిమాలు విజయవంతంగా ఆడాయని, వాటిలో 10 చిన్న సినిమాలే ఉన్నాయని చెప్పారు.

శివాలయంలో కార్తీక సందడి



శివాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



విశేష అలంకారంలో దీపాల ఏర్పాటు



స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మంగళగిరి: నగరంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం(శివాలయం) సోమవారం ఉదయం భక్తులతో కోలాహలంగా మారింది. కార్తీక పౌర్ణమి కావడంతో తెల్లవారుజాము నుంచే మహిళలు కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి విచ్చేసి కార్తీక దీపాలు వెలిగించారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ ఎ రామకోటిరెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ నరేశ్ లక్ష్మీపార్వతి, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆధ్వంకి వెంకటేశ్వర్లు, కొల్లి మనసారెడ్డి, కొల్లి బాబూరావులతో పాటు ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించగా ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ పూజలు నిర్వహించారు.

లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజలు

మంగళగిరి: నగరంలోని లక్ష్మీనారాయణ ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉసిరిక పూజ(నోము) నిర్వహించారు. కైంకర్యపరులు పట్టాల పద్మశాలీయ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు పూజలు నిర్వహించగా పద్మశాలీయ బహుత్తమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా జ్వాలాతోరణం పూజలు

పిరంగిపురం: మండలంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, నగరేశ్వరస్వామి ఆలయం, సాయినాథ ఆలయాల వద్ద కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజామున విశేషపూజలు, జ్వాలాతోరణం పూజలు నిర్వహించారు. గ్రామంలోని పలు శివాలయాలు, నుదురుపాడులోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించి ముగ్గులతో అలంకరించిన వాటిపై దీపాలు ఏర్పాటుచేసి పూజలు చేశారు.

బాల్య వివాహాలతో నష్టం



ప్రతిజ్ఞ చేస్తున్న మండల అధికారులు

మేడికొండూరు: బాల్య వివాహాలపై మేడికొండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం వెలుగు కార్యాలయం ఏపీఎం విజయభాస్కర్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి వివరించారు. అమ్మాయికి 18, అబ్బాయికి 22 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వివాహానికి అర్హులన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే శారీరక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రభాకరరావు, డిప్యూటీ తహసీల్దారు కుంబా శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ రవికుమార్ పాల్గొన్నారు.

వలంటీర్లపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సిగ్గుచేటు

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్



తాడికొండ: వలంటీర్లపై పవన్‌కళ్యాణ్ తప్పుడు వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వలంటీర్ల సేవలను దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ప్రశంసిస్తుంటే పవన్ కళ్యాణ్, ప్యాకేజీ నాయకులకు అభ్యంతరాలు ఉన్నాయని మండిపడ్డారు. కనీసం సిగ్గుచేటు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విమర్శించడమే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు చూసి ఆయనకు పిచ్చిపట్టిందని ప్రజలు నిర్ధారణ చేసుకున్నారని పేర్కొన్నారు. తన సీటు తానే గెలవలేని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చూసి ప్రజలు రీ కొడుతున్నారని గుర్తించుకోవాలని హితవు పలికారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా పవన్, బాబులు తట్టా బుట్టా సర్దుకొని పక్క రాష్ట్రంలో ఉన్న తమ నివాసాలకు పారిపోవడం ఖాయమని, అభూత కల్పనలు వీడి వాస్తవంలోకి తొంగిచూసి మాట్లాడితే మంచిదన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని 175/175 సీట్లలో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మరో 30 సంవత్సరాలు సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డే కొనసాగడం ఖాయమని పేర్కొన్నారు.

స్కాలర్ షిప్ టెస్ట్ బ్రోచర్ విడుదల



బ్రోచర్ విడుదల చేస్తున్న వైవీ ఆంజనేయులు, సుజిత్

తాడికొండ: చలపతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఐఐటీ–జేఈఈ/నీట్ అకాడమీని 2023–24 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నామని చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు తెలిపారు.

బ్రోచర్‌ను విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ ఐఐటీ- జేఈఈ/నీట్ అకాడమీ ఆధ్వర్యంలో 10వ తరగతి, చదువుతున్న విద్యార్థులకు 10 లక్షల ప్రైజ్ మనీతోపాటు 100 క్యాష్ అవార్డులను ప్రకటిస్తూ డిసెంబర్ 10న స్కాలర్ షిప్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం మోతడక కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్కాలర్‌షిప్ టెస్ట్‌కి సంబంధించిన సిలబస్, అవార్డుల వివరాలను తెలియపరిచే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. 10వ తరగతి చదువుతున్న ప్రతిభగల విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఈ పరీక్షకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని, ఇందుకోసం రిజిస్ట్రేషన్ తదితర వివరాలు బ్రోచర్‌లో ఇచ్చిన క్యూ ఆర్ కోడ్ లింక్ ద్వారా తెలుసుకోవాలని సూచించారు. ఇతర పూర్తి వివరాలకు 8886630340, 8886630341 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్ కుమార్, అకాడమీ డైరెక్టర్ గుంటుపల్లి శంకరరావు, మోతడక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలలో చలపతి విద్యార్థుల ప్రతిభ



మోతడక(తాడికొండ): తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో పలు సంస్థలకు చెందిన కంపెనీలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించగా 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కిరణ్ కుమార్ తెలిపారు. సీజీ ఫర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూలలో కళాశాల విద్యార్థులు మేనేజ్‌మెంట్ ట్రైనీలుగా ఆరుగురు, జెడ్ ఎఫ్ వాబ్కో సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఆరుగురు, గో డిజిట్ సంస్థకు ఒక్కరు ఎంపికయ్యారని చెప్పారు. సీజీ ఫర్ సంస్థకు ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.5.21 లక్షలు, జెడ్ ఎఫ్ వాబ్కో విద్యార్థులకు రూ.2.4 లక్షలు, గో డిజిట్‌కు ఎంపికైన వారికి రూ.2.4 లక్షలు వార్షిక వేతనం ఇచ్చేందుకు ఆయా కంపెనీలతో ఒప్పందం కుదిరిందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు, కార్యదర్శి వై.సుజిత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు, ఉపాధి కల్పనాధికారి ఎ.ధర్మతేజ అభినందించారు.

నిబద్ధత చాటిన అభ్యుదయ రచయిత బొల్లిముంత

103వ వర్ధంతి సభలో వక్తలు



బొల్లిముంత చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

తెనాలి: ప్రముఖ కమ్యూనిస్టు నేత, అభ్యుదయ సినీరచయిత బొల్లిముంత శివరామకృష్ణ 103వ వర్ధంతి రోజైన సోమవారం సాయంత్రం స్థానిక సీపీఐ కార్యాలయంలో జానపద కళాపీఠ సదస్సు నిర్వహించారు. సాహితీవేత్త బి.లలితానంద ప్రసాద్ అధ్యక్షత వహించారు.

బొల్లిముంత శివరామకృష్ణ జీవిత విశేషాల్ని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా ఉపాధ్యక్షుడు గోలి సీతారామయ్య తెలియజేశారు. కమ్యూనిస్టుగా, సినిమా సంభాషణలు, పాటల రచయితగా, పాత్రికేయుడిగా నిబద్ధతను చాటుకున్న తీరును వివరించారు. అరసం జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, కవపర్తి బిస్‌హర్, ఏఐటీయూసీ నేత పరుచూరి వెంకటేశ్వరావు, పాతూరి సుబ్రహ్మణ్యం కవి మాట్లాడారు. డప్పు రవి, కోలాటం ప్రసాద్, బుర్రకథ నాగమణి, కర్రసాము కోటి, తొలుబొమ్మలాట రవి తమ కళల గురించి మాట్లాడారు. డప్పు కళాకారులు నృత్య ప్రదర్శన చేశారు. ప్రజానాట్యమండలి నాయకుడు పి.రామారావు ప్రజా ఉద్యమ జానపద గీతాల్ని ఆలపించారు. బొల్లిముంత కృష్ణ స్వాగతం పలికారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నీలాంబరం పర్యవేక్షించారు. తొలుత బొల్లిముంత శివరామకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు.

రక్షణ కోరుతూ మహిళా కమిషన్‌ను ఆశ్రయించిన మహిళ



కుమారుడితో బాధిత మహిళ

మంగళగిరి: భర్త నుంచి ప్రాణాపాయం ఉందంటూ తన కుమారుడితో కలసి ఓ మహిళ రాష్ట్ర మహిళా కమిషన్‌ను సోమవారం ఆశ్రయించింది. వివరాలు... తెనాలి మండలం కొలకలూరుకు చెందిన అంజనాదేవికి 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. తన భర్త వివాహమైన నాటి నుండి సఖ్యతతో లేకుండా ఉండటంతో, గత కొంతకాలంగా వేరుగా ఉంటున్నాడని వినతిపత్రంలో ఆరోపించింది. ఈనేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. తనకు తన కుమారుడికి భర్త నుంచి రక్షణ కల్పించాలని కోరింది.

కనుల పండువగా కార్తీక కోటి దీపోత్సవం

తెనాలి టౌన్: గంగానమ్మపేటలోని శ్రీ విద్యాపీఠంలో సాలిగ్రామ మఠం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం కోటి దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పూజ్యశ్రీ బాల స్వామిజీ పర్యవేక్షణలో చంద్రమౌళేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు, భక్తులతో పూజలు చేయించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ వెంకటేశ్వర యోగి గురూజీ కార్తీక పౌర్ణమి విశిష్టతను భక్తులకు వివరించారు.